## రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి



**నెల్లూరు అర్బన్, జూలై28, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన పాలనలో నేడుకార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్ధులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని డీఆర్ ఉత్తమ్ హోటల్లో పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేద, బడగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అర్హతే ప్రామాణికంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా సుమారు 2.45 లక్షల కోట్ల రూపాయలను నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమ చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని అన్నారు. కరోనా సమయంలో పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా స్కూల్స్, వసతి గృహాల్లో మౌలికవసతుల్లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టి నేడు కార్పొరేట్ స్కూల్స్‌కు మిన్నగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్ధులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ బద్దంగా జనాభా ప్రాతిపదికన, ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆధునీకరణ దిశగా ఆహోబిల క్షేత్రం

**నెల్లూరు, జులై28 ప్రభాతవార్త-విద్య** భక్తుల సౌకర్యార్ధం శ్రీ అహోబిల మఠం పరంపరాధీన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని పూరి_స్థాయిలో ఆదునీకరించి, డిజిటలైజేషన్ గావించనున్నామని పీఠాధిపతి శ్రీరంగనాథయంతీ ంద మహాదేశికులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ప్రతి ఏటా తమ అలయాన్ని లక్షమంది భక్తులు దర్శించి తీర్ధప్రసాదాలుస్వీకరించి స్వామివారి కృపకు పాత్రులుఅవుతన్నారన్నారు. వీరికి మరింత ఉత్తమంగా సౌకర్యాలు కల్పించేందుకు తాము నిశ్చయించటం జరిగిందన్నారు. మూడు దశల్లో ఆలయాన్ని ఆదరుణీకరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రదమదశలో ఆలయ వెబ్‌సైట్ ఏర్పాటుచేసి,భక్తులకు ఆన్‌లైన్ లోనే సేవా టిక్కెట్స్, కార్యాలయ వ్యవహాలుచేసుకునేందుకు వీలు కల్పిచంనున్నామన్నారు. రెండవ దశలో మెదటి దశపనులను మరింత బోలేపేతం చేసి సిసి కెమెరాల ఏర్పాటు, ప్రజా సమాచార వ్యవహాలనునిర్వహిస్తామన్నారు. మూడవ దశలో స్మార్ట్ లైటింగ్, వీడియెవాల్స్, ఏర్పాటుద్వారా భక్తులకు మరింత ఎక్కువగా ఆధ్యాత్మికతను అందించనున్నారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఎస్ఎన్ ఏఎన్ఎంలుకు నిర్ధేశిత పాఠ్యాంశాలపై శిక్షణ

**నెల్లూరు జూలై 27, ప్రభాతవార్త-వైద్యం** స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్ధేశిత పాఠ్యాంశాలపై మూడో బ్యాచ్‌కి ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై ఎక్స్‌పాన్‌డెడ్ ప్యాకేజీ ఆఫ్ సర్వీసెస్‌పై సమగ్ర శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య మాట్లాడుతూ ఈ శిక్షణ ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, తద్వారా నైపుణ్యత పెరిగి ప్రజలకు మరింత మెరుగైన వైద్య ఆరోగ్య సేవల కల్పనకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ ఎం హరిశ్చంద్రసతీష్, అమరేంద్రనాథ్‌రెడ్డి, బాలచందర్, శ్రీనివాసులు, సునీల్, నవీన్, బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను ఆదుకోవాలి

**నెల్లూరు అర్బన్,జూలై 28, ప్రభాతవార్త** వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను మానవత్వంతో ఉదారంగా ఆదుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్షాలు, వరదల ప్రభావంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, ఏఎస్పీ హిమవతి, జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో




బాధితులను ఆదుకునేందుకు అవసరమైన అన్ని సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని, పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్లకు సూచించారు. జలదిగ్భందంలో ఉన్న ప్రజలకు నిత్యవసర సరుకులు, బియ్యం అందించాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లోని బాధితులను చిరునవ్వుతో తిరిగిఇళ్లకు పంపించాలని, ఇంటికి వెళ్లేటప్పుడు రూ.2వేలు ఒక్కొక్క కుటుంబానికి, ఒక వ్యక్తి ఉన్న వారికి వెయ్యి రూపాయలు ఆర్ధిక సాయం అందించాలని, దెబ్బతిన్న, ముంపునకు గురైన ఇళ్లకు నష్టం అంచనా వేసి పది వేలు రూపాయలు ఆర్ధిక సాయం అందించి, బాధితులకు అన్ని విధాల అండగా నిలవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీపీఓ సుస్మిత, డీఎంహెచ్ఓ పెంచలయ్య, పశుసంవర్ధక, మత్స్యశాఖ జేడీలు మహేశ్వరుడు, నాగేశ్వరరావు, తదితర జిల్లా అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బారాషాహీద్ రొట్టెల పండుగకు సర్వం సిద్దం





**నెల్లూరుటౌన్, జులై28, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతగాంచి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర పండుగగ గుర్తింపుపొందివున్న నెల్లూరు నగరం దర్గామిట్టలో స్వర్ణాలచెరువు పైబాగంలో వెలసివున్న బారాషాహీద్‌దర్గ రొట్టెలపండుగకు అన్ని శాఖల సమిష్టికృషితో శుక్రవారం నాటికి సర్వంసిద్దంచేశారు. దర్గా ప్రాంగణమంతా సర్వాంగ సుందరంగ ముస్తాబుచేశారు. భక్తుల రాకతో సందడి ముందుగానే మొదలైంది. పిల్లలకు పెద్దలకు అందరికి అవసరమయ్యే దుకాణాలు ఏర్పాటుకావడంతో భక్తులరాక ప్రారంభమై దర్గా పరిసరప్రాంతాలు భక్తులతో కిటకిట తళతళ లాడుతున్నాయి. సరికొత్త రంగులతో దర్గా కట్టడాలు నూతన శోభను సంతరించుకొని సోభానమాయంగ వుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ స్వర్ణాలచెరువు గాట్‌వద్ద బారికేట్లతో పటిష్ట ఏర్పాట్లు చేశారు. భక్తులరద్ది అధికంగ వున్న నేపద్యంలో జల్లు స్నానాలను కూడా శవర్‌లద్వారా ఏర్పాటుచేశారు. రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ ప్రత్యేక ప్రవేశమార్గాలను వాహనపార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటుచేశారు. మరుగుదొడ్లకు ఇబ్బందులు పడకుండ శాశ్వతంగవున్న మరుగుదొడ్లతో పాటు తాత్కాలికంగ పలుప్రాంతాలలో మరుగుదొడ్లను ఏర్పాటుచేశారు. వర్షంవస్తే ఇబ్బందులు లేకుండ భారీ టెంట్లను



ఏర్పాటుచేశారు. త్రాగునీటి సౌకర్యంకోసం దర్గాప్రాంతంలో మంచినీటి కొళాయిలను ఏర్పాటుచేశారు. విద్యుత్ అంతరాయాన్ని ఎదుర్కొనేందుకు బారీ జనరేటర్లను అందుబాటులో వుంచారు. స్వర్ణాలచెరువువద్ద ముందస్తు ప్రమాదాలు నిరోదించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయడంతోపాటు బోట్లు,గజయీతగాళ్ళను సిద్దంచేశారు. అగ్నిమాపక సహాయకేంద్రాన్ని ఔట్ పోలీష్‌స్టేషన్, హెల్ప్‌డెన్క్, వైద్యశిభిరాలు ఏర్పాటుచేశారు. టూరిజంశాఖ ఆద్వర్యంలో బోటు షికారు పోలీష్ కంట్రోలురూము, రిషిప్షన్, మానిటరింగ్ సెంటర్, తదితర వాటిని ఏర్పాటుచేశారు. కార్పోరేషన్ ఆద్వర్యంలో ఎప్పటికప్పుడు పారిశుద్య కార్మికులను నియమించారు. ఈపండుగకు దేశనలుమూలల నుంచేకాక ఇతరదేశాలనుంచికూడా భక్తులు అధికసంఖ్యలో వస్తున్నందున వీరందరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండ ముందస్తు చర్యలను కలెక్టర్ ఎం హరినారాయణన్, ఎస్.పి తిరుమలేశ్వరరెడ్డి, నగరపాలకసంస్త కమీషనర్ వికాస్ సంయక్త ఆద్వర్యంలో జిల్లా యంత్రాంగం శుక్రవారం నాటికి అన్నిఏర్పాట్లు పూర్తిచేశారు.



## ఆర్టీసిని ఆర్ధికంగా బలోపేతం చేసిన సియం జగన్మోహన్‌రెడ్డి



**కావలి, జులై 28 ప్రభాతవార్త** ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రజా రవాణా సంస్థను ఆర్ధికంగా బలోపేతం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఆర్టీసి బోర్డు డైరెక్టర్ ఎ.రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి ఆర్టీసి డిపోను ఆయన సందర్శించారు. ఉద్యోగులు, అధికారులతో కలిసి డిపో అభివృద్దిపై సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను 52 సంవత్సరాలుగా ఆర్టీసి మనుగడ కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు, పోరాటాలు చేశానన్నారు. తన సీనియార్టీని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఆర్టీసి బోర్డు డైరెక్టర్‌గా తనను నియమించిందన్నారు. గత ప్రభుత్వాలు, చంద్రబాబు ప్రభుత్వం ఆర్టీసిని పన్నుల రూపంలో లూఠీ చేసిందన్నారు. ఇవ్వాల్సిన రాయితీ బాకీలను ఇవ్వకుండా అప్పుల ఊబిలోకి ఆర్టీసిని తోసివేశాయన్నారు. 2004 సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆర్టీసికి విధించిన పన్నులను సగానికి సగం తగ్గించడంతో పాటు రాయితీ బాకీలను ఎప్పటికప్పుడు చెల్లించారన్నారు. సాలినా 500 కోట్లు ఆర్ధిక ప్రయోజనాలు కల్పించి ఆర్టీసి మనుగడను కాపాడారన్నారు. తండ్రి బాటలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పయనించి ఆర్టీసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారన్నారు. జీతాలకు సంబంధించి ప్రతి నెల 330 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానా నుండి చెల్లిస్తున్నారన్నారు. అంతేకాకుండా 2011 నుండి చనిపోయిన ఉద్యోగుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తూ 2281 కారుణ్య నియామకాలు చేసి వారి కుటుంబాలను ఆదుకున్నారన్నారు. 1026 మందికి ఆగస్టులో ప్రమోషన్లు ఇస్తున్నారన్నారు. 2024 సంవత్సరంలో పదవీ విరమణ చేసిన వారి స్థానంలో అన్ని కేటగిరిలలో ఖాళీలను భర్తీ చేసేందుకు నియామకాలు చేపట్టాలని తమ బోర్డు సమావేశం తీర్మానించిందన్నారు. ఆర్టీసి రోజు వారి ఆదాయాన్ని గత ప్రభుత్వాలు మిగిల్చిన అప్పులు తీర్చడానికి, కొత్త బస్సుల కొనుగోలుకు వినియోగిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 2 వేల 500 కోట్ల రూపాయల అప్పులు తీర్చబడ్డాయన్నారు. వంద ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి తిరుమలలో వినియోగిస్తున్నామన్నారు. మరో 1500 కొత్త బస్సులు కొంటున్నామన్నారు. కార్గో సేవలు అభివృద్దికి కూడా బోర్డు మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నట్లు రాజారెడ్డి తెలిపారు. ఈ విధంగా దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రభుత్వ రంగ రవాణా సంస్థకు చేయూతనివ్వలేదన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. అందుచేత ఆర్టీసి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. అనంతరం ఆర్టీసి అధికారులు, ఉద్యోగ సంఘ నాయకులు బోర్డు డైరెక్టర్ రాజారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు, మెకానికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఖాజా మొహిద్దీన్, డిప్యూటీ సూపరింటెండెంట్ యం.రమేష్‌బాబు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్, కార్మిక నాయకులు మస్తాన్, వెంకటేశ్వర్లు, హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి




**ముత్తుకూరు, జూలై28, ప్రభాతవార్త** ప్రకృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆదానీ కృష్ణపట్నం పోర్టు సిఓఓ సంజయ్ కొత్త వెల్లడించారు. శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పోర్టు పరిపాలన భవనంలో ఉద్యోగులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రకృతి పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రమాదరకమైన ప్రక్రియను నెమ్మదింపచేయడానికి మనం ప్రకృతి పరరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మానవ జీవన విధానం ప్రకృతితో ముడి పడిఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణ కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్ శర్మతో పాటు వివిధ విభాగాల హెచ్వోడీలు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలి

**నెల్లూరు క్రైమ్, జూలై28, ప్రభాతవార్త** పోలీసు అధికారులు, సిబ్బంది విధినిర్వహణలో బాధ్యతగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ ఆదేశాల మేరకు నగరంలోని స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్‌నకు ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి పోలీసు అధికారులు, సిబ్బంది(సివిల్, ఏఆర్, హోంగార్డ్స్) నిర్వహించిన గౌరవ వందనం స్వీకరించిన ఆద్యంతం కవాతును స్వయంగా వీక్షించి అభినందించారు. అనంతరం సిబ్బంది సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా దర్బార్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి నిర్వహించారు. పోలీసులు క్రమశిక్షణతో ఉంటూ శారీరక దారుఢ్యం కలిగి ఉండి, ఎటువంటి విపత్తులను ఎదుర్కొనేందుకై సంసిద్దంగా ఉండాలన్నారు. మీ ఆరోగ్యం బాగుంటేనే మీ కుటుంబం కూడా బాగుంటుందని చెప్పారు. పోలీసు స్బిందికి ఉద్యోగ



బాధ్యతలతో పాటు వారి సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వివరించారు. మీ సంక్షేమం కోసం తక్కువ ధరలతో అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేసిన పోలీసు వెల్ఫేర్ క్యాంటీన్‌ను కుటుంబ సమేతంగా వెళ్లి వినియోగించుకోవాలని సూచించారు. పోలీసు శాఖ ప్రభుత్వం యొక్క ముఖ చిత్రం.. అదే విధంగా రిసెప్షనిస్టు పోలీసు స్టేషన్ వెన్నుముక అని పేర్కొన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా, ఓపికగా వ్యవహారించాలని, పౌరుషంగా మాట్లాడవద్దని, మహిళలు, చిన్న పిల్లలు, వృద్దులు, అణగారిన వర్గాల ఫిర్యాదులలో తక్షణం స్పందించాలని తెలిపారు. చట్టాలను తెలుసుకోవాలని సూచించి, విధులలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధుల్లో, ఆరోగ్య, విద్య తదితర అంశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్), సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకారంలో జొన్నవాడ కామాక్షితాయి







### కోటికుంకుమార్చన ముగింపునకు పోటెత్తిన భక్త జనసందోహం

**బుచ్చి జులై 28 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో ఈనెల 19 నుండి జరుగుతున్న కోటి కుంకుమార్చన కార్యక్రమం ముగింపు సందర్బంగా శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. కంచి పీఠం ప్రధానార్చకులు నటరాజస్వామి అమ్మవారిని దర్శించుకొని భక్తులను ఆశీర్వదించారు. అమ్మవారు శాకాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం అత్యంత భక్తిశ్రద్దల నడుమ కోటి కుంకుమార్చన మహాయజ్ఞం జరగనున్నట్లు ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు తెలిపారు. శ్రావణశుక్రవారం మొదట గోపూజ, వృషభార్చన, లక్ష్మీగణపతిపూజ, స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి నవావరణపూజ,



కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయింత్రం కౌమారి పూజ,సుహాసిన పూజ, శ్రీవార్ల శాంతికళ్యాణం, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి, హైదరాబాద్‌కు చెందిన కొలన్ రాజారెడ్డి, పూజిత దంపతులు , బెంగులూరుకి చెందిన గగన్‌రెడ్డి దంపతులు వ్యవహారించారు. అమ్మవారిని శాకాంబారి అలంకారంలో రకరకాల కూరగాయలతో అలకంరించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున పాల్గోన్నారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు ,పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మ రఘురామయ్య, గుంటూరు కామేశ్వరమ్మ పర్యవేక్షించారు.

## ఎస్సీ వర్గీకరణ అయ్యేంత వరకు పోరాటం ఆగదు




**కావలి, జులై 28 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ అయ్యేంత వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నేతలు హెచ్చరికలు చేశారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎస్‌పి కావలి నియోజకవర్గ కన్వీనర్ ఏసుమాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చేవూరు కిరణ్‌కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత చేవూరు వరప్రసాద్‌మాదిగలు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 29వ తేది సాయంత్రం 4 గంటలకు కావలి మండలం రాజువారిచింతలపాళెంలో ఎస్సీ వర్గీకరణకు సన్నాహక సభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సన్నాహక సభకు ముఖ్యఅతిధులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పాల్గొని దిశనిర్దేశం చేస్తారన్నారు. ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీలు ఇచ్చిన నరేంద్ర మోడీ, జగన్మోహన్‌రెడ్డిలు మాదిగలను మోసం చేశారన్నారు. అయితే ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో హైదరాబాద్‌లో విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకోసం ప్రతి నియోజకవర్గంలో, మండలాలలో, గ్రామాలలో తెలియజేసేందుకే సన్నాహక సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం సాయంత్రం రాజువారిచింతలపాళెంలో జరుగుతున్న సన్నాహక సభను విజయవంతం చేయాలని కోరారు. ఎంఎస్‌పి నాయకులు, ఎమ్మార్పీఎస్ నేతలు, అనుబంధ సంఘాల నాయకులు, మాదిగ సోదరులందరూ వేలాదిగా తరలివచ్చి రాజువారిచింతలపాళెం సన్నాహక సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షులు శివయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ కొణిజేటి రామమోహన్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మనోహర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణకు అందరు నడుంబిగించాలి



**కావలి, జులై 28 ప్రభాతవార్త:** సమాజంలో ప్రకృతి పరిరక్షణకు ప్రజలందరూ నడుంబిగించి పాటుపడాలని లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సదస్సులో మాలకొండారెడ్డి మాట్లాడారు. విరివిగా మొక్కలు నాటాలన్నారు. వృక్ష సంపదను కాపాడాలన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని తెలిపారు. వాయుకాలుష్యాన్ని నివారించి ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత యువతపై ఎంతైనా వుందన్నారు. ఈ సదస్సులో పాఠశాల ప్రిన్సిపాల్ జి.సుజాత మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి స్వచ్ఛమైన గాలి పీల్చుకొని ఆరోగ్యంగా వుండాలన్నారు. జీవరాశులు కాపాడుకుంటూ ప్రకృతిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ సదస్సులో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతిని ప్రేమించండి - పర్యావరణాన్ని పరిరక్షించండి



**వింజమూరు, జులై28ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలో పలు సచివాలయాల్లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ నల్లగొండ్ల సృజన , ఉపసర్పంచ్ మిడదాల జయలక్ష్మిలు మొక్కలను నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రకృతిని ప్రేమించాలని, పర్యావరణాన్ని పరిక్షించాలన్నారు. పర్యావరణాన్ని రక్షిస్తే ప్రకృతికి వందరెట్లు రక్షణ కల్పిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావ్, వార్డు మెంబర్‌లు అంకోజమ్మ, విజయలక్ష్మి , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో తెల్లదోమ నివారణపై సూచనలు




**ఇందుకూరుపేట, జులై28, ప్రభాతవార్త :** మండలంలోని ఇందుకూరుపేట బిట్-2/2 ఆర్‌బీకే నందు ఉద్యాన పంటలపై కొబ్బరిపై వచ్చు తెల్లదోమ నివారణ చర్యలు గురించి డి.విజయ్‌కుమార్ నాయక్ కేవీకే శాస్త్రవేత్త రైతులకు నీటిలో డిటర్జెంట్ పౌడర్ 10 గ్రాములు ఒక లీటరు నీటికి తెల్లదోమ ఆశించిన మొక్కలపై కలిపి స్ప్రే చేసి 15 రోజుల వ్యవధిలో పిచికారి చేసుకోవాలని తెలిపారు. పసుపు రంగు జిగురు అట్టలు కొబ్బరి చెట్టు కాండంపై విరివిగా వాడుకొని తెల్ల దోమను ఆకర్షించుకోవచ్చని, వారానికి ఒక సారి జిగురు అట్టలకు ఆముదం పూయాలని, ఒక వేళ పురుగు స్థాయి ఎక్కువగా ఉంటే మిత్ర పురుగులు లేనిచో ఐదు గ్రాముల కుంకుడుకాయ పౌడర్‌కు రెండు మిల్లీ వేప నూనె, 10 గ్రాముల డిటర్జెంట్ పౌడర్ కలిపి ఆకులడుగు భాగాలు భాగా తడిచేలా 15 రోజులకు ఒకసారి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ప్రసన్న, అర్టికల్చర్ ఆఫీసర్ ఉద్యానశాఖ నుంచి వచ్చే స్కీమ్‌లు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కైలాసం శ్రీనివాసులురెడ్డి, గ్రామ రైతులు, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## హిందూ ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా సమావేశం



**ఉలవపాడు, జులై28, ప్రభాతవార్త:** ఉలవపాడు మండలం చాకిచెర్ల శ్రీశ్రీనగర్ అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత రెండు నెలల నుంచి మణిపూర్‌లో కొన్ని కుక్కి నాగ తెగలపై హిందూ ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేసి తీవ్రంగా ఖండించడం జరిగింది.మైతి తెగల రాజకీయ ప్రాబల్యం కోసం పొలిటికల్ గేమ్ ఆడిస్తున్నటువంటి మోడీ అమిత్‌షా యొక్క నిరంకుశ విధానాలను సమావేశం ఖండించడం జరిగింది.ఇలాంటి దాడులు జరగకుండా ఇప్పటికైనా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదర్శి హరికృష్ణ,వైస్ ప్రెసిడెంట్ సుదర్శి మల్లికార్జున,ప్రధాన కార్యదర్శి జూటూరి రాము,జాయింట్ సెక్రటరీ దాసరి సతీష్,కోశాధికారి తాటి తోటి వినోద్,అసోసియేషన్ సంఘ గౌరవ అధ్యక్షులు భాస్కరరావు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు దర్శి వెంకటేశ్వర్లు,సుదర్శి శ్రీనివాసులు,రవికుమార్,మణిపూర్‌లో జరుగుతున్నటువంటి దారుణాలను ఖండించారు.

## రైలుగేటు ఎత్తండి.. మహాప్రభో



**మనుబోలు, జులై28, ప్రభాతవార్త:** గూడూరు, మనుబోలు మధ్యలో చెర్లోపల్లి రైల్వేగేటు మూసివేశారు.ఇక్కడ గత 15రోజులనుండి గేటు మూయడంతో చెర్లోపల్లి మనుబోలు మధ్య రాకపోకలు సాగించే విద్యార్థులు, మహిళలు, రైతులు, వ్యాపారస్తులు అష్టకష్టాలు పడుతున్నారు.గేటు కింద మోటారుసైకిళ్ళు,సైకిళ్ళను దూర్చి రైలుపట్టాలు దాటుతున్నారు.ఆసమయంలో పట్టాలు దాటేందుకు అటు,ఇటు వస్తున్న రైళ్ళను గమనిస్తు గేటు దాటడం పెద్ద గండంగా మారింది ఇక్కడ 15రోజుల క్రింతం సిమెంటు కాంక్రీటు పనులు జరిగాయి.కాంక్రీటు ఆరేందుకు గేటును మూశారు.ఫలితంగా ప్రజలకు ఇంకా గేటు తెరవకపోవడం పెద్ద ఇబ్బందిగ మారింది.వెంటనే రైల్వే అధికారులు గేటును తెరచి ఈమార్గంలో రాకపోకలు పునరుద్దరించాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

## గాయపడ్డ టి.డి.పినాయకుడికి సోమిరెడ్డి పరామర్శ



**మనుబోలు, జులై28, ప్రభాతవార్త:** మనుబోలు వర్దమాన టి.డి.పినేత కలికి రమేష్‌రెడ్డిని మాజీ మంత్రి రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు శుక్రవారం మధ్యాహ్నం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరామర్శించారు.గత పదిరోజులక్రితం దినేష్‌రెడ్డి అనేవ్యక్తి కర్రతో అకస్మాత్తుగ దాడిచేసి కలికి రమేష్‌రెడ్డి తలపగలగొట్టాడు.చికిత్స అనంతరం ఇంటికివచ్చిని రమేష్‌రెడ్డిని సోమిరెడ్డి తమపార్టీ నాయకులతో వచ్చి పరామర్శించారు. ఈసందర్భంగ సోమిరెడ్డి మాట్లాడుతు జిల్లాలో సర్వేపల్లి నియోజకవర్గం దాడులకు హత్యలకు దారితీస్తుందని ఆరోపించారు.ఇదే సమయంలో వ్యవసాయమంత్రి కాకాణి గోవర్దనరెడ్డిపైన విమర్శలు గుప్పించారు.అలాగే ఈనెల21నుండి ఆగష్టు 21వరకు ఎలక్షన్ కమీషన్ చేపట్టే ఓట్ల తొలగింపు,నమోదుగూర్చి మాట్లాడారు. ఆయన వెంట టి.డి.పినాయకులు గాలి రామకృష్ణారెడ్డి, చేరెడ్డి కోదండరామిరెడ్డి,పచ్చిపాల రామిరెడ్డి,సాని వెంకటరమణయ్య,శివుడు రాజాగౌడు.రాయిపాటి కిరణ్‌కుమార్,ప్రసాదు,రవి,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



**కందుకూరు, జులై28, ప్రభాతవార్త:** సిపిఎం వలేటివారిపాలెం,ఉలవపాడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం కందుకూరు సుందరయ్య భవన్‌లో కామ్రేడ్ మాదాల రమణయ్య అధ్యక్షతనజరిగింది.ఈ సమావేశంలో ఉలవపాడు,వలేటివారిపాలెం మండలాల సిపిఎం ఇన్‌చార్జి జివిబి కుమార్ మాట్లాడుతూ జూలై 29,30తేదీల్లో కందుకూరు నియోజకవర్గ రాజకీయ శిక్షణా తరగతులు జరుగుతాయి.పెరుగుతున్న మతోన్మాదం సామాజిక తరగతులపై దానిప్రభావం,వర్తమాన రాజకీయ పరిస్థితులు,నయా ఉదారవాద విధానాలు,భవిష్యత్తులో పార్టీ నిర్వహించబోయే ఉద్యమాలు తదితర అంశాలపై ఈ తరగతులలో చర్చిస్తామని తెలిపారు.శనివారం ఉదయం 10గంటలకు ఈ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం ఉలవపాడు మండల నాయకులు ఎస్.డి గౌస్‌భాషా,వలేటివారిపాలెం మండల నాయకులు దువ్వూరి జాన్, సాదు చెన్నకేశవులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో వన మహోత్సవం కార్యక్రమం



**ఉలవపాడు, జులై 28, ప్రభాతవార్త:** వన మహోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు.ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంఈఓ వివి ప్రసాద్‌రావు,రమణయ్య పాల్గొని పాఠశాల ఆవరణలో విద్యార్థులచేత మొక్కలు నాటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిశేషయ్య అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని పెద్దపట్టపుపాలెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సలీంభాషా, చాకిచెర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్,కరేడు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో చెంచమ్మ మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యత దెబ్బతినదని,ప్రకృతి వైపరిత్యాలు ఏర్పడవని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆమె అభినందించారు.

## అదుపుతప్పి బోల్తా పడ్డ కారు



**సంగం జులై 28 ప్రభాతవార్త:** సంగం మండలం కొలగట్ల గ్రామం వద్ద ముంబాయి రహదారిలో కారు అదుపు తప్పి బోల్తా పడింది.సంగం నుండి ఆత్మకూరు వైపు వెళుతుండగా ఈ సంఘటన జరిగింది.ఈ సంఘటనలో కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలు కాగా వారిని ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు.

## ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం




**తోటపల్లిగూడూరు, జులై 28 ,ప్రభాతవార్త:** మండలంలోని పేదూరు, కొలిదిబ్బ, చింతోపు గ్రామాల్లో శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఉప్పల స్వర్ణలత, వైసీపీ మండల కన్వీనర్ శంకరయ్య గౌడ్, ఎంపీడీఓ హేమలత, పంచాయతీ కార్యదర్శి, అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా జగన్ ప్రభుత్వం



**కొండాపురం, జులై 28 ప్రభాతవార్త:** పేద ప్రజలకు జగన్ ప్రభుత్వం అండగా వుంటుందని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం మండలంలోని వెలిగండ్ల సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ బొట్టపాటి చిన్నక్క ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మేకపాటి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ కుటుంబానికి ఇస్తున్న సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా రెండు సంవత్సరాల సమయంలో ప్రజలు ఇళ్ళలో నుంచి బయటకు రాకుండా వున్న విషయం తెలిసిందేనన్నారు. ఆ సమయంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమ పథకాలతో కుటుంబాల జీవనం సాగించారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వెంటనే లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నామన్నారు. గడపగడపకు ప్రభుత్వంలో ప్రజా ఆదరణ ఎక్కువుగా వుందన్నారు. విశేష స్పందన లభిస్తుందని ఎక్కడికి వెళ్లిన జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సియం చేసే బాధ్యత మీదేనని చెబుతారని తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజిలు, పక్కా గృహాల విషయంలో త్వరలో సియం జగన్మోహన్‌రెడ్డిని కలిసి నిధులను విడుదల చేయించి నియోజకవర్గ అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు నీరాజనం పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొడ్డు అనురాధ, మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్, వైసిపి నాయకులు కర్తం శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి, అరవ సుబ్బయ్య, అరవ మాలకొండయ్య, ఎడ్లపల్లి వెంకట రామయ్య, మన్న వెంకట సుబ్బయ్య, గొట్టిపాటి రమేష్, సర్పంచ్‌లు మంచాల మల్లికార్జున, దార్ల గోపి, మాజీ మండల కన్వీనర్ ఏరవ నరసింహారావు, బొడ్డు మాధవరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 108లో ఆడబిడ్డ ప్రసవం



**సైదాపురం జులై 28 ప్రభాతవార్త:** ఓ గర్భిణి 108లో ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన సైదాపురంలో చోటు చేసుకుంది.108 సిబ్బంది వివరాల మేరకు సైదాపురంకి చెందిన ఎం అలేఖ్యకు గురువారం అర్ధరాత్రిపురిటి నొప్పులు వచ్చాయి.దీంతో కుటుంబసభ్యులు 108కి సమాచారం అందించడంతోసైదాపురం 108 వాహనం ఇఎంటి ఎం అశోక్‌కుమార్ ఆర్ సురేష్ సకాలంలో చేరుకొని పురిటి నొప్పులతో బాదపడుతున్న అలేఖ్యకు 108లో వైద్యసేవలు అందించారు.దీంతో ఆమె ఒ ఆడబిడ్డకు జన్మనిచ్చింది.తల్లిబిడ్డ క్షేమంగా ఉండడంతో ఆమె కుటుంబసభ్యులు 108 వాహన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగుదేశం సర్పంచ్‌లపై వైసిపి కక్ష సాధింపు గిరిజన సర్పంచ్‌పై చిన్నచూపు



**బుచ్చి జులై 28 ప్రభాతవార్త:** మండలంలోని తెలుగుదేశం పార్టీ సర్పంచ్‌లపై చిన్నచూపు చూస్తున్నారని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య, జిల్లా బిసిసెల్ కార్యద ర్శి బత్తల హరికృష్ణ,ఇస్కపాళెం సర్పంచ్ ఈగ సిద ్దయ్య ,వైస్ ప్రెసిడెంట్ పప్పునాగ ామణి, జొన్న వాడ సర్పంచ్ పెంచలయ్య, పురంద పురం సర్ప ంచ్ సోము నిర్మలమ్మ, ఆరోపించారు . బుచ్చిరెడ్డిపాళెం పార్టీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతు ఎన్నిల వరకే పార్టీలు ఎన్నిల తరువాత పార్టీలు లేవని చెప్పే నాయకులు తెలుగుదేశం పార్టీ సర్పంచ్‌లను వేదించడం ఏమిటని ప్రశ్నించారు.వైసిపి నాయకులు,అదికారులు కలిసి తెలుగుదేశం పార్టీ సర్పంచ్‌లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇస్కపాళెం గ్రామ సర్పంచ్ ఈగ సిద్దయ్య మాట్లాడుతు నేను అభివృద్ధి చేసింది,చేయనిది గ్రామంలో అడగాలని ఆయన తెలిపారు. అధికారులు బిల్లులు చేయకుండా ఇబ్బంది పెడితే అప్పుచేసి వీధిలైట్లు వేయించా,డ్రైన్స్ తీయించా నాశక్తి వంచన లేకుండా చేస్తుంటే నేను గిరిజన సర్పంచ్‌నని వైసిపి నాయకులు చిన్నచూపు చూస్తు ఏమి చేయలేదని అనడం దారుణమని ఖండించారు.గ్రామంలో నా డబ్బులు పెట్టి బ్లీచింగ్ వేయించానని చెప్పారు. 6 నెలలు బిల్లులు ఇచ్చి తరువాత వేలిముద్ర పడలేదని బిల్లులు ఆపివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 లక్షల రూపాయాలతో పోలినాయుడు చెరువులో ట్యాంకు పనులు జరగలేదని హరికృష్ణా ఆరోపించారు. ఎంబుక్‌లు అంటే మాకు తెలియదని వైసిపి నాయకులు అంటున్నారు. రండి చర్చకు సిద్దమని బత్తల హరికృష్ణా సవాల్ విసిరారు. సచివాలయానికి కరెంటు బిల్లు,బాడుగు ఇవ్వలేకపోతే తాళాలు వేస్తారని చెబుతున్నా పేక్షకపాత్రలో ఉన్న మీరు మా గురించి మాట్లాడతారా అని ఆయన ప్రశించారు. గిరిజన సర్పంచ్‌ని సిగ్గులేదని అనడం ఎంత వరకు సమంజసం గిరిజన సర్పంచ్ అంటే అంత చులకనా అని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎంవి శేషయ్య, తాళ్ల నరసింహస్వామి,వింజం రామానాయుడు, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,దుగ్గిశెట్టి హరినాద్, దశరధ్, పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలి



**ఇందుకూరుపేట, జులై 28, ప్రభాతవార్త :** మండలంలో అక్రమంగా తరలిస్తున్న మట్టి తవ్వకాలను అరికట్టాలని జిల్లా పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు గుడ్ హరికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇందుకూరు పేట డిప్యూటీ తహశీల్దార్ బషీర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలుమార్లు పత్రికల్లో అక్రమ మట్టి తవ్వకాలపై కథనాలు వచ్చిన అధికారులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాత్రింబవళ్లు ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తుంటే ఏ అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఇకనైనా అధికారులు చొరువ తీసుకొని అక్రమ మట్టిని తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## రాబోయేది చంద్రన్న ప్రభుత్వమే



**విడవలూరు, జులై28, ప్రభాతవార్త :** ఒక చేత్తో రూపాయి ఇస్తూ మరో చేత్తో వైసీపీ ప్రభుత్వం వంద రూపాయలు గుంజుతుందని కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అధికార పార్టీపై ఆవేదనవ్యక్తం చేశారు. అమ్మ ఒడి విషయంలో దాదాపు 55శాతం మంది అర్హులకు అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ఎన్నికల హామీలను జగన్‌మోహన్‌రెడ్డి ఏ మాత్రం అమలు చేయకుండా ప్రజలను 100శాతం బురిడి కొట్టించారని విషయంలో అలాంటి సందేహం లేదని దుయ్యబట్టారు. ఇదిలా ఉండగా విడవలూరు మండలంలోని మహాశక్తి కార్యక్రమంలో పలువురు బాధితులు తమ సమస్యల్ని దినేష్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా తూచా తప్పకుండా మీ అందరి సమస్యలను పరిష్కరిస్తామని పార్టీ సాక్షిగా హామీ ఇచ్చారు. ముదివర్తిలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ, బీజేపీ నాయకులు వైసీపీ ప్రభుత్వంలో కార్యకర్తలకు ఎలాంటి ప్రయోజనం లేదని ముదివర్తి వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చముకుల చైతన్య, సత్యవులు, సత్యంరెడ్డి, చెముకుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## హెల్మెట్ పెట్టుకోండి-ప్రాణాలు కాపాడుకోండి



**సంగం జులై 28 ప్రభాతవార్త:** సంగం చెక్‌పోస్టు వద్ద మోటార్‌బైకు పైన వెళుతున్న వారిని ఆపి ఎస్‌ఐ నాగార్జునరెడ్డి హెల్మెట్‌పైన అవగాహన కలి ్పంచారు. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలపైన ప్రయాణిస్తే ప్రాణానికే ముప్పుఅని ఆయన తెలిపారు.మోటార్‌బైకులపై మితిమీరిన వేగం,దానికి తోడు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం చాలా ప్రమాదకరమని హెచ్చరించారు.ఇటీవల జరిగిన ప్రమాదాల గురించి ఆయన మోటార్‌బైకుపైన వెళుతున్న వారికి అవగాహన కల్పించారు.వేగంగా వెళే ్లసమయంలో ఒక్కసారి కుటుంబాని ్న గుర్తు తెచ్చుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరు హెల్మేటి ధరించాలని,ఇయర్‌పోన్స్ పెట్టుకొని వాహనం నడపరాదని ఆయన సూచించారు.

## కామధేను ప్రాజెక్టును సందర్శించిన మేకపాటి



**కొండాపురం, జులై 28 ప్రభాతవార్త:** కొండాపురం మండలంలోని చింతల దేవి పంచాయతీలో వున్న నేషనల్ కామధేను బీడింగ్ సెంటర్‌ను ఉదయ గిరి నియోజకవర్గ వైసిపి సమన్వ యకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా ప్రాజెక్టులో వున్న దేశీయ వాళి గేదెలు, ఆవులు ఎన్ని రకాలు వున్నాయని ఎడి రామన్‌ను అడిగి తెలుసుకున్నారు. గేదెలు, ఆవులు వుండేందుకు ఏర్పాటు చేసిన షెడ్లను పరిశీలించి ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులో ఏమైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకువస్తే సియం జగన్మోహన్‌రెడ్డికి తెలియజేసి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం లేగ దూడలతో కాసేపు గడిపారు. వాటిని నెమరుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిపి బొడ్డు అనురాధ, కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్, రమణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కష్టాలు వర్ణనాతీతం



**నెల్లూరు జూలై 28, ప్రభాతవార్త-వైద్యం** ఒక వైపు పెరిగిన సాగు ఖర్చు, మరోవైపు తగ్గిన దిగుబడి, పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా కష్టాలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి మండిపడ్డారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో చేజర్ల విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రైతుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వైసీపీ తొలగించడంతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారన్నారు. టీడీపీ హయాంలో రైతులకు పంట రుణాలపై రూ.1లక్ష వరకు సున్నా వడ్డీ, లక్ష నుంచి మూడు లక్షల వరకు పావలా వడ్డీ ఇచ్చేవారన్నారు. వైసీపీ లక్ష వరకు మాత్రమే పావలా వడ్డీ పథకాన్ని ఎత్తేసిందన్నారు. గతంలో రూ. 6వేలు వడ్డీ చెల్లిస్తే సరిపోయేదని నేడు రూ. 12వేలు చెల్లించాల్సి వస్తోందని ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్రంలో రైతులు సగటు రుణభారంలో దేశంలోనే మొదటిస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా రైతు కుటుంబాల సగటు రుణభారం రూ.74,121 ఉంటే మన రాష్ట్ర రైతు కుటుంబాల సగటు రుణభారం రూ.2,24,554గా ఉందని, దేశ సగటు కంటే 221శాతం అధికంగా ఉందని ఆయన వివరించారు. మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే జగన్ పాలనలో సగటు రుణభారంలో దేశంలోనే ప్రథమస్థానం, కౌలు రైతులు ఆత్మహత్యల్లో ద్వితీయస్థానం, రైతుల ఆత్మహత్మల్లో తృతీయస్థానంలో ఉందంటే రైతుల పరిస్థితి ఎమిటో ఇట్టే అర్థం చేసుకోవచ్చన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తే జగన్ దానిని తిరోగమనంలోకి మళ్ళించాడన్నారు.

## మొక్కలు నాటిన సర్పంచ్



**బిట్రగుంట, జులై 28 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రపంచ ప్రకృతి దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ గందూరు మంజుల మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, వైసిపి నేత గందూరు శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

**బిట్రగుంట, జులై 28 ప్రభాతవార్త** కాంద్ర యువనేస్తం వ్యవస్థాపక అధ్యక్షులు కాంద్ర సతీష్‌నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ఈ నెల 29వ తేదిన కావలి రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో జరిగే మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని యువనేస్తం సభ్యులు బాపట్ల వెంకటపతి, పీట్ల ప్రత్యూష్‌లుతెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో సతీష్‌నాయుడు అభిమానులు విరివిగా పాల్గొనాలని వారు కోరారు.

## 30న మెడికవర్ హాస్పిటల్ సహకారంతో పిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రాం

**బిట్రగుంట, జులై 28 ప్రభాతవార్త** బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఈ నెల 30వ తేదిన పిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఈ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శశికుమార్, గౌరవాధ్యక్షులు ఎ.కె.సుందర్‌రాజ్‌లు తెలిపారు. అత్యవసర సమయంలో తోటి వారి ప్రాణాలను నిలబెట్టేందుకు ఈ ట్రైనింగ్‌లో శిక్షణ ఇచ్చి మెడికవర్ ఆసుప్రతి వారు సర్టిఫికేట్లు అందజేస్తారని తెలిపారు.కావున వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## బోగోలు దర్గాలో మొహరం వేడుకలు



**బిట్రగుంట, జులై 28 ప్రభాతవార్త** బోగోలు రాజ వీధిలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం ఎదురుగా వున్న దర్గాలో మొహరం ఉత్సవాల్ని గత రెండు రోజుల నుంచి ఘనంగా నిర్వహి స్తున్నారు. స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ దర్గా పునర్నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన తర్వాత నూతన వైభవాన్ని సంతరించుకున్న నేపధ్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ దర్గాని పునర్నిచేందుకు సహాయపడిన అమరా బచ్చు బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ అయిన కృష్ణకుమార్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## చైల్డ్ ఇన్‌ఫో పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు జూలై 28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో బడి ఈడు కలిగి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించే కార్యక్రమం జరుగుతుందని, దానికి సంబంధించి సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక ఆన్‌లైన్ నమోదు చేసే కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో శ్రీహరి సూచించారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని సచివాలయాలకు సంబంధించిన సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1561 మంది విద్యార్థులను గుర్తించడం జరిగిందని, వారందరికి సంబంధించి చైల్డ్ ఇన్‌ఫో ప్రకారం ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అవసరమైతే సంబంధిత సచివాలయాల పరిధిలోని వలంటీర్లతో సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఎంఈవో-1 రహీమ్, ఎంఈవో-2 చెంచులక్ష్మమ్మ, ఈవోపీఆర్డీ ఆదినారాయణ, తదితరులు ఉన్నారు.

## పాల ఉత్పత్తిని పెంచేలా రైతులు చొరవ తీసుకోవాలి



**కోవూరు జూలై 28 ప్రభాతవార్త :** పాల దిగుబడిని మరింత పెంచేలా పాడి రైతులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాఖ సమావేశ మందిరంలో శుక్రవారం కోవూరులోని గ్రామ సచివాలయం-4 పరిధిలోని రైతులతో పశు విజ్ఞాన బడి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు అందించే ఆహారంలో సమతుల్య ఆహారాన్ని అందించేలా రైతులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ ఆహారంలో ప్రధానంగా పచ్చిగడ్డి, ఎండు గడ్డి దాణా, విటమిన్స్, మినరల్స్ సమపాళ్లలో ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా పశుగ్రాస విత్తనాలను రైతులకు సిబ్సిడీతో అందజేసున్నామని, ఈ అవకాశాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పెరటికోళ్ల పెంపకంపై కూడా రైతులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వాటితో పాటు మేకలు, గొర్రెల్లో యాజమాన్య పద్దతులు పాడించేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలర్నరీ ఏవో సజ్జాద్, పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## మొక్కల పెంపకంపై ప్రజలు దృష్టి పెట్టాలి




**కోవూరు జూలై 28 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతం లోని ప్రజలు మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, ఇందుకు అవసరమైన మొక్కలు కూడా పంచాయతీ ద్వారా అందించేలా తగు చర్యలు తీసుకుంటామని ఈవో పీఆర్డీ ఆదినారాయణ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్త నుంచి సంపద కేంద్రం పరిధిలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభమైన దృష్ట్యా ఈ మొక్కల పెంపకాన్ని ఒక ఉద్యమంలా చేపడితే అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు మొక్కలు పెంపకాన్ని చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు కళ్యాణి, కె. సునీల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్రపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి



**కోవూరు జూలై 28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో అక్టోబర్ 2వ తేది ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సంబంధిత సచివాలయాల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పీడీ, పీఈటీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి సచివాలయం పరిధిలో 5 ఆటలు గుర్తించడం జరిగిందన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలను ఎంపిక చేయడం జరిగిందని, దీనికి సంబంధించి సచివాలయాల పరిధిలో 17 సంవత్సరాలు పైబడిన వారి నుంచి టీములను స్వీకరించేలా చూడాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆటలకు సంబంధించి మండలంలో ఏయే పాఠశాలలో విశాలమైన మైదానాలు ఉన్నాయో గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-1 రహీమ్, ఎంఈవో-2 చెంచులక్ష్మమ్మ, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ సాయితేజ తదితరులు ఉన్నారు.

## నారాయణలో కామెర్లపై ఉచిత వైద్య శిబిరం



**నెల్లూరు జూలై 28, ప్రభాతవార్త-వైద్యం** అంతర్జాతీయ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణ ఆసుపత్రి, ది నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామెర్ల వ్యాధులపై హెల్త్ టాక్, ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో నారాయణ ఆసుపత్రి గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ ఎంజి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమన్నారు. విరోచనాలు, ఆకలి లేకపోవడం, జ్వరం, కడుపునొప్పి, బరువుతగ్గడం, కామెర్లు లాంటి తదితర లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలన్నారు. హెపటైటిస్ వ్యాధి నివారణకు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. కామెర్లకు నాలు మందులు మంచిది కాదన్నారు. టిఎన్‌సిఎంఎ అధ్యక్షుడు తాతా వెంకటకిషోర్ మాట్లాడుతూ ప్రపంచ హెపటైటిస్ నారాయణలో తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ శిబిరంలో సుమారు 70మందికి ఉచితంగా బిపి, షుగరు పరీక్షలు చేశారు. ఆ అసోసియేషన్ సభ్యులు, నారాయణ ఆసుపత్రి రిలేషన్స్, మార్కెటింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## వంద మంది గిరిజనులకు భోజన ప్యాకెట్లు పంపిణీ



**కావలి రూరల్, జులై 28 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వర్గీయ గోలే చంద్ర శేఖర్ 15వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయ న అక్క,బావ మహేంద్ర, శ్రీదేవి దంపతుల దాతృ త్వంతో కావలి పట్టణ సమీపంలోని బుడమగుంట గిరిజన ప్రాంతంలో వంద మంది గిరిజనులకు భో జన ప్యాకెట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగ పట్నం సురేంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మా ట్లాడుతూ దాతలు మహేంద్ర, శ్రీదేవిలు వృత్తిరీత్యా విదేశాలలో వున్నా వారు పుట్టిన గడ్డపై వున్న మమ కారంతో సంయుక్త సేవా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా తమ సంస్థకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. పేదలకు భోజన ప్యాకెట్లు అందజేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సియం కావాలి



**కావలి రూరల్, జులై 28 ప్రభాతవార్త** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడుని మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని మహాశక్తి మహిళలు తెలిపారు. కావలి రూరల్ మండలం గౌరవరం పంచాయతీలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు మహాశక్తి మహిళలు పర్యటించారు. నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో మహిళలకు వున్న సౌలభ్యాలను మహిళలకు అర్థమయ్యేలా వివరించారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వైసిపి ప్రభుత్వమే కారణమని తెలిపారు. మహిళలకు రక్షణలేదంటూ మహిళా శక్తితో టిడిపిని గెలిపించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, గోళ్ళ అమరజ్యోతి, కొల్లూరు అశ్వని, కట్టమూరి శ్రీదేవి, తోముల అనూరాధ, గౌరవరం తెలుగుదేశం పార్టీ నాయకులు అలపాక రవి, అలపాక దేవిక, సురే బ్రహ్మానందరెడ్డి, పొట్లూరి వెంకటేశ్వర్లు, రావూరి అశోక్, మారుపూడి పెద్ద సుధాకర్, యం.వెంకటరమణయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30న జరిగే శాంతి నిరసన ర్యాలీని జయప్రదం చేయండి



**ప్రకటన**

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా కక్షిదారుడైన దశువాయి శ్రీనివాసులు, S/o. వెంకటేశ్వర్లు, డోర్ నెం. 11-29-9/7, రామమూర్తిపేట, కావలి నివాసి, అనువారు వారి కుటుంబమునకు సంబంధించిన "కుటుంబ భాగ పంపిణీ పారీకతు" ఒరిజినల్ డాక్యుమెంటు నం. 2471/2010 ఎస్.ఆర్.ఓ. వింజమూరు తీసుకొని జెరాక్స్ నిమిత్తం తేది. 20/07/2023న తన నివాసం నుండి వెంగళరావునగర్‌కు పోవుచున్న సమయంలో పోయినది. ఎంత వెదికిననూ కనిపించలేదు. కావున ఎవరికైనా దొరికినచో క్రింది అడ్రసుకు చేర్చవలసినదిగా కోరడమైనది.

1. దశువాయి శ్రీనివాసులు సెల్ : 89782 72620,
2. 2వ పట్టణ పోలీసుస్టేషన్, కావలి

రావినూతల నాగేంద్రబాబు
అడ్వకేట్, కావలి, సెల్ : 9849229902

**కావలి రూరల్, జులై 28 ప్రభాతవార్త** మణిపూర్‌లో క్రైస్తవులపై, చర్చిలపై జరుగుతున్న దాడులకు నిరసనగా కావలిలో ఈ నెల 30వ తేది శాంతి నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు క్రైస్తవ నాయకులు తెలి పారు. కావలి పట్టణంలోని గ్రేస్ ఇన్ ఫంక్షన్ హాలులో శుక్రవారం క్రైస్తవ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం పి.థామస్, ఒ.జగన్, ఎ.ఏసుబాబు, బి.విన్సెంట్‌లు మాట్లాడారు. మణిపూర్‌లో క్రైస్తవుల మీద, చర్చిల మీద జరుగుతున్న మారణకాండపై క్రైస్తవ సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పాటైందన్నారు. ఈ జెఎసి ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేది సాయంత్రం 4 గంటలకు కావలి ఎబియం కాంపౌండ్ నుండి బిపిఎస్ సెంటర్, మున్సిపల్ కార్యాలయం, రైల్వే రోడ్డు మీదుగా ట్రంకురోడ్డులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు శాంతినిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీ అనంతరం కావలి ఆర్డీవోకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ ర్యాలీలో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి

**వింజమూరు,జులై28ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలోని మహిళలు స్వశక్తితో ఎదగాలనే ఉద్దేశంతో కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా వృత్తివిద్యాకోర్సులను ఏర్పించి వారికి ఆర్థిక భరోసా కల్పించేలా ట్రస్ట్ తరపున చేపట్టామని ఉదయగిరి టిడిపి నాయకులు, కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ వ్యవస్థాపకుడు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరు మండల కేంద్రంలో ట్రస్ట్ ప్రారంభ సమయంలో టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు ఏర్పాటు చేసి అక్కడ శిక్షణ పొందిన వారికి శుక్రవారం సర్టిఫికేట్లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ స్వయంశక్తితో అభివృద్ధి చెందాలనేఉద్దేశంతో టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులను పూర్తిస్థాయిలో నేర్పించామన్నారు. టైలరింగ్‌కు 30మంది, బ్యూటీషియన్‌కు 20మంది పేర్లు నమోదు చేసుకున్నారని వారికి పూర్తి స్థాయిలో ట్రైనర్‌ను ఏర్పాటుచేసి శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు. శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సిఇఒ కాకర్ల వెంకట్, నాయకులు బయపురెడ్డి రామకోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఎన్‌జిఓ యూనిట్ సమావేశం



**వింజమూరు,జులై28ప్రభాతవార్త:** వింజమూరులోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గ తాలూకా ఎపి ఎన్‌జిఒ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో తాలూకా యూనిట్ అధ్యక్షుడు వెలుగోటిమధు మాట్లాడుతూ ఆగస్ట్ 21,22తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించారు. యూనిట్‌పరిధిలోని సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా తాలూకాలోని అన్ని ప్రాంతాల్లోని ఎపి ఎన్‌జిఒ సంఘ సభ్యులను జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు స్వయంగా కలుస్తారన్నారు. ఈ సమావేశంలో సమస్యలు, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను చర్చిస్తారన్నారు. 21వ రాష్ట్ర మహాసభల విజయవంతానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావ్, జిల్లా కార్యదర్శి నాయకుడు వెంకటస్వామి, జిల్లా కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, జిల్లా వైస్‌ప్రెసిడెంట్ ఎ.వి.క ృష్ణకుమార్, తాలూకా కార్యదర్శి నరసయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు మేలు




**వెంకటాచలం జూలై 28 ప్రభాతవార్త** జగనన్న సురక్ష కార్యక్రము ద్వారా గ్రామీణ,పట్టణ ప్రాంత ప్రజలకు అనేక రకాలైన పత్రాలు నేరుగా అధికారులు ప్రతి గడపకు వెళ్లీ కావలసిన పత్రాలను ఉచితంగా అందజేయ టం రాష్ట్ర చరిత్రలో ఎన్నడు జరగలేదని జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య పేర్కొ న్నా రు.మండలంలోని మండల పరిషత్ కార్యలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రము విజయ వంతం కావడంతో అదికారులతో సమావేశము నిర్వహించారు.అనంతరం మాట్లడుతూ ప్రజలకు కావలసిన పత్రాలను నేరుగా అందజేయటం జరిగింద న్నారు.సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్ద ద్వారా ప్రజలకు గ్రామ పోలిమేరు దాడకుండానే అభివృద్ధి కార్యక్రమాలను అందజేయటం జరిగిందన్నారు.రాజకీయాలకు అతీ తంగా సర్వేపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్దిదారుని నేరుగా పదకాలను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సహకారంతో ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి స్దాయిలో పథకాలను అందించామన్నారు.ఎన్నడు జరగని విదంగా సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆద్వర్యంలో అబివృద్ధి సంక్షేమా కార్యక్రమాలను పరుగు తీయిస్తున్నారు.11 రకాలు సేవలను ప్రభుత్వ ఉచితంగా అందజేయటం జరిగింద న్నారు. మండల పరిషత్ కార్యలయంలో ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం చెముడుగుంటలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రములో పాల్గోన్ని లబ్దిదారులకు పత్రాలను అందజేశారు.

## పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరు పనిచేయాలి




**సైదాపురం జులై 28 ప్రభాతవార్త** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పనిచేయాలని వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ,మాజీ ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణా తెలిపారు.మండల కేంద్రమైన సైదాపురంలో ఉన్న పార్టీ కార్యలయంలో మండల టిడిపి అద్యక్షులు కట్టా మోహన్ కృష్ణారెడ్డి ఆద్వర్యంలో ఓటర్ల ప్రక్రియపై నాయకులకు కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్బంగా కురుగుండ్ల రామకృష్ణ మాట్లాడుతు ఓటర్ల ప్రక్రియ మార్పులు చేర్పులు గుర్తించేందుకు బారత ఎన్నికల కమీషన్ బిఎల్‌ఒలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బిఎల్‌ఎలు దొంగ ఓట్లును గుర్తించాలని అన్నారు.2024 ఎన్నికల లక్ష్యంగా టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేసి చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.ఈ కార ్యక్రమంలో నియోజకర్గ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి,రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు,పార్టీనాయకులు,దిలీప్ చౌదరి సుబ్రమణ్యంరాజు,నలమారు వెంకటేశ్వర్లురెడ్డి,రమణయ్యానాయుడు, మస్తాన్‌నాయు డు,వెంకటేశ్వర్లురెడ్డి,కెపిరాజు,రాజశేఖర్‌రాజు,సురేంద్ర,కిరణ్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## జొన్నాయగుంట ఎస్టీ కాలనీకి తాగునీటి టాంకర్లు పంపిన మాలేపాటి



**కావలి, జులై 28 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డు జొన్నాయగుంట ఎస్టీ కాలనీలో ప్రజలు తాగునీటి కోసం తల్లడిల్లిపోతున్నారన్న విషయాన్ని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుకు ఈ వార్డు టిడిపి అధ్యక్షుడు చిలకపాటి శ్రీనివాసులు తెలిపారు. స్పందించిన మాలేపాటి వెంటనే శుక్రవారం 5వ వార్డు జొన్నాయగుంట ఎస్టీ కాలనీకి తాగునీటి టాంకర్లు పంపి ప్రజల దాహార్తిని తీర్చి వారి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పాలకుర్తి మహేష్, పవన్‌కుమార్, మొగిలి ఆకాష్, పాలకీర్తి దుర్గాప్రసాద్, పాలకీర్తి నాగరాజులు, వార్డు ప్రజలు మాలేపాటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యేని కలిసిన మండల విద్యాశాఖాధికారులు



**బిట్రగుంట, జులై 28 ప్రభాతవార్త** బోగోలు మండలంలో నూతనంగా నియమితులైన ఎంఇవో 1,2 నరసింహారావు, జయమ్మ శుక్రవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో విద్యాపరంగా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. వారి వెంట కొండబిట్రగుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాజు జగన్మోహన్‌రెడ్డి




**కొడవలూరు జూలై28 ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో జగన్మోహన్‌రెడ్డి గురించి వచ్చే వ్యతిరేక సమాచారం నిజం కాదని... వాస్తవానికి జగన్మోహన్‌రెడ్డి చాలా మంచి వ్యక్తిని, అంతేకాక మనసున్న మహారాజు అని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం, కమ్మపాలెంగ్రామం నందు శుక్రవారం గడప గడవ మన ప్రభుత్వం కార్యక్రమంను, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మండలంలో పూర్తయిన శుభతరుణంలో కమ్మపాలెం వైసీపీ నాయకులు మరియు ఉదయకాళేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ బెల్లం వెంకయ్యానాయుడు ఆధ్వర్యంలో డీసీఎమ్మెస్ ఛైర్మన్ వీరి చలపతిరావు అధ్యక్షతనాన విజయోత్సవ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ విజయోత్సవాలుకు ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా అయనకు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, డీసీఎమ్మెస్ ఛైర్మన్ వీరి చలపతిరావు పుష్పగుచ్చాలు అందించి, బాణసంచారాలతో, మంగళ వాయిధ్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆగ్రామ దేవస్థానంలో దేవుని దర్శించుకొని, అనంతరం ఎమ్మెలే ప్రసన్నకుమార్‌రెడ్డి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదగా కమ్మపాలెంగ్రామం పంచాయితీ జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల 40 లక్షల రూపాయలతో మరియు గుర్రాలదిన్నె పరిషత్ నిదుల నుండి 25 లక్షల రూపాయలతో మొత్తం 65 లక్షలతో సైడ్ కాలువల పనులకు శిలాఫలకం ప్రారంభించారు. అంతేకాక ఎంజిఎన్ఆర్‌జీఎస్, ఆరోగ్యశాఖ నుండి 17.5 లక్షల రూపాయలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్‌క్లీనిక్ భవనాని ప్రారంభించారు, ఇందులో భాగంగా 25 లక్షల రూపాయలతో సంచివాలయం ఆదనపు భవనాని ప్రారంభించారు, అనంతరం అయన చేతుల మీదగా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి హెల్త్‌క్లీనిక్ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయ వంతంలో సహకరించిన అధికారులకు, సచివాలయం సిబ్బందికి, ఎలక్ట్రానిక్ మయ ప్రింట్ మిడియా విలేకర్లకు శాలువాలతో సత్కరించి, మోటోలు అందించారు. అనంతరం ఈ సభలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కమ్మపాలెం గ్రామ వైసీపి నాయకులు బెల్లం వెంకయ్యానాయుడు గ్రామ అభివృద్ధి కోరకు అడిగిన, రూ10 లక్షలు ఇస్తానని హమీచ్చారు. ఇంకపోతే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పిన విధంగా లబ్ధిదారు ఖాతాలో మధ్యవర్తులు లకుండా సంక్షేమ పథకాలను వేస్తున్నారు అంటే దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇటువంటి కార్యక్రమ చేయలేదన్నారు. సోషల్ మీడియాలో జగన్మోహన్‌రెడ్డి గురించి వచ్చే వ్యతిరేక సమాచారం నిజం కాదని తెలిపారు. వాస్తవానికి జగన్మోహన్‌రెడ్డి చాలా మంచి వ్యక్తి అని, అంతేకాక మనసున్న మహారాజు అన్నారు. మనం అదరం మరలా జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలియజేశారు. కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతూ గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు, గ్రామసచివాలయం సిబ్బందికి, వాలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ వీరి చలపతిరావు, నాయకులు నల్లపరెడ్డి రజీత్‌రెడ్డికమ్మపాలెంగ్రామ నాయకులు బెల్లం వెంకయ్యానాయుడు, బెల్లం నగేష్‌నాయుడు, వెంకట నగేష్ బాబు, బెల్లం సందీప్, ఎపీటీసి అరుణ కుమారి, సర్పంచ్ లక్ష్మయ్య, కొమ్మి రమేష్‌నాయుడు, గరికి మస్తానయ్య, తలతాటి తిరపతయ్య, తలతాటి ప్రసన్నకుమార్, మండల కన్వీనర్ గంధంవెంకటశేషయ్య, సచివాలయం కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ గాలి జ్యోతి, తహసీల్దారు రమాదేవి, ఎపిడీవో సుబ్రహ్మణ్యం, ఎస్సై సుబ్బరావు, ఎఇలు, వ్యవసాయ అధికారి లక్ష్మీ, విద్యాధికారి వసంతకుమారి, ఎపిఎం రుక్మిణి, నాయకులు సనీల్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# డోర్ నెంబర్ లేని ఇళ్లను గుర్తించాలి



**కోవూరు జూలై 28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 30వ తేది లోగా డోర్ నెంబర్ లేని ఇళ్లను ఒకే ఇంటి నెంబర్‌తో ఎక్కువగా ఓట్లు ఉన్న ఇళ్ల వివరాలను ఫారమ్-8లో పూర్తిచేసేలా బూత్ లెవల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిప్యూటీ తహసీలాద్ర్ ఇలియాజ్ అన్నారు. కోవూరు లోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం బీఎల్‌వోలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 అక్టోబర్ 1వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఓటరు లిస్ట్‌లో ఓటరు యొక్క ఫొటోలు సరిగా లేకపోతే వాటిని గుర్తించి కొత్త ఫొటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. ముఖ్యంగా ఒకే కుటుంబంలోని ఓటర్లను ఒకే పోలింగ్ స్టేషన్‌లో చేర్చేలా చూడాలన్నారు. అదేవిధంగా మృతిచెందిన, డబుల్ ఎంట్రీ ఉన్న ఓటర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఏ పోలింగ్ స్టేషన్ లోనైనా వంద సంవత్సరాల పైబడి ఓటరు నమోదు అయి ఉంటే ఆ ఓటరు యొక్క వయస్సును నిశితంగా పరిశీలించాలన్నారు. ఓటరు అనుమతితో ఓటరు యొక్క అడ్రస్సు కూడా మార్పు చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌వో చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

# ఇంటర్నేషనల్ కలామ్ యూత్ అవార్డు స్వీకరించిన భూపేష్‌రెడ్డి



**కోవూరు జూలై 28 ప్రభాతవార్త :** ఢిల్లీలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కలామ్ యూత్ ఫెస్టివల్ వారోత్సవాల్లో భాగంగా ఇంటర్నేషనల్ యూత్ సెంటర్ ఢిల్లీకి చెందిన కేహెచ్‌డబ్ల్యూఏబీ ఫొండేషన్ విద్యా, వైద్యం రైతుల్లో మంచి అవగాహన కల్పించిన యువకులను గుర్తించి వారికి అవార్డు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం లేగుంటపాడు గ్రామానికి చెందిన ప్రగతి యువ కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్ గునపాటి భూపేష్‌రెడ్డి ఇంటర్నేషనల్ కలామ్ యూత్ లీడర్‌షిప్ 2023 అవార్డును ఫొండేషన్ ద్వారా స్వీకరించారు. ఈ సమావేశంలో 12 దేశాలు, 28 రాష్ట్రాలకు సంబంధించిన సామాజిక సేవ చేసిన వారిని గుర్తించి వారి ప్రతిభ ఆధారంగా ఈ అవార్డులు ఎంపిక చేశారు. ఇటువంటి అవార్డు పొందిన భూపేష్‌రెడ్డిని మహిళా బ్యాంక్ సీఈవో ప్రసాద్‌రెడ్డి, ప్రగతి యువకేంద్రం కార్యవర్గం ప్రత్యేకంగా అభినందించారు.

# గోగులపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం



**అల్లూరు, జులై 28 ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం అల్లూరు మండల పరిధిలోని పడమరగోగులపల్లిలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను ప్రజలకు అందజేసి పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నా రు. చిన్నచిన్న లోపాలతో పథకాలు అందకున్నా స్థానికంగా వున్న సచివాలయంలో వాలంటీర్లు ద్వారా సంక్షేమ పథకాలు అందుకోవచ్చునని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, మేడా కృష్ణారెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, బత్తుల భక్తవత్సలరెడ్డి, పుచ్చలపల్లి నిరంజన్, బత్తల గోపాల్, ఉస్మాన్ షరీఫ్, నిమ్మల భాస్కర్, మునిరాజా, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అందరికి ఉపకయోగకరంగా ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండ్



**ఆత్మకూరు, జులై28ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంగా అన్ని గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి పేరున నిర్మించిన ఎంజిఆర్‌మున్సిపల్ బస్ టెర్మినల్ ప్రజ లందరికీ ఉపయోగపడే విధంగా అన్ని వసతులు సమకూర్చినట్లు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శు క్రవారం ఆత్మకూరులోని ఎంజిఆర్ మున్సిపల్ బస్ టెర్మినల్‌నుండి హైదరాబాద్, బెంగుళూరులకు నూతనంగా మంజూరు చేసిన నాలుగు ఇంద్రా ఎసి సర్వీసులను ఆయన ఆర్టీ సి రీజనల్ మేనేజర్, ఆత్మకూరు ఆర్‌డిఒ, నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు నాయకులతో కలసి ప్రారం భించారు. ఈసందర్భంగా మున్సిపల్ బస్టాండ్‌ను పరిశీలించి ఆర్టీసి అధికారులకు పలు సూచనలు అందజేశారు. అనంతరం నూతనంగ ఆప్రారంభించిన బస్సు సర్వీసులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ బస్టాండుకు ప్రతి రోజు 70బస్సులు వస్తున్నాయని, 10వేల మంది ప్రయాణీకులు బస్టాండ్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారన్నారు. గతంలో ఆత్మకూరు పట్టణంలోకి రాకుండా బైపాస్‌రోడ్డుమీదుగా వెళ్ళిపోయిన అన్ని బస్సులు ప్రస్తుతం ఆత్మకూరులోకి వచ్చేలా ఆర్టీసి జిల్లాస్థాయి అధికారులను కోరామని అన్ని బస్సులు ఆత్మకూరుకు వచ్చి వెళుతున్నాయన్నారు. బస్టాండ్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణాశాఖామంత్రి పినిపె విశ్వరూప్‌ను వైజాగ్, బెంగుళూరు, హైదరాబాదు వంటి ప్రధాన నగరాలకు ఈ బస్టాండు నుంచి బస్సులు కేటాయించాలని కోరామని స్పందించిన ఆయన బస్సులను ఏర్పాటు చేశారన్నారు. ఆయనకు ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ఓల్వా బస్సులు కూడా కోరి ఉన్నట్లు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎడిఎఫ్ ద్వారా పలు మండలాల్లో బస్టాండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నామని, సంగం, మర్రిపాడు, చేజర్ల, ఏఎస్‌పేట మండలాల్లో ఏర్పాటు చేయనున్నామన్నారు. ఆర్టీసి ఆర్‌ఎం ఎం.వెంకటశేషయ్య, ఆర్‌టిసి డిఎం షేక్ కరిమున్నీసా, ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి, డియస్పీ కోటారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ జి.వెంకటరమణమ్మ, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావ్, సిఐ రవినాయక్, చేజర్ల, సంగం జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి, వెంకటసుబ్బారెడ్డి, పట్టణ వైసిపి నాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, సొసైటీ ఛైర్మెన్‌నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, పట్టణ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లారి ఆదిశేషయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెయిడ్ ఆర్టీస్టులతో విమర్శలు చేయిస్తున్నారు



**నెల్లూరు సిటీ, జులై28, ప్రభాతవార్త** తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక పెయిడ్ ఆర్టీస్టులతో విమర్శలు చేయిస్తున్నారని నెల్లూరు ఎంపీప రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఆదాల ప్రభా కర్‌రెడ్డి ఆరోపించారు. 41వ డివిజన్‌లో కార్పొరేటర్ విజయలక్ష్మీ, ఇన్‌ఛార్జి బాబ్జిల ఆధ్వర్యంలో శుక్రవారం రూ.10లక్షలతో నిర్మించిన రోడ్లకు శంకుస్థాపన చేశారు. ప్రఖ్యాత బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగ ఏర్పా ట్లలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అనుచరులు విజయ డెయిరి ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని, నిబంధనలకు విరుద్దంగా దర్గా అభివృద్ధి కమిటీని ప్రమాణ స్వీకారం చేయించారని ఆల్ ఇండియా ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సమీ హుస్సేన్ చేసిన ఆరోపణలకు ఎంపీ ఆ దాల స్పందించారు. బారా సాహిద్ దర్గాలో రొట్టెల పండుగ ఏర్పాట్లు ఆశాజనకంగా సాగుతుంటే ఓర్వలేక కొం దరు పెయిడ్ ఆర్టీస్టులతో విమర్శలు చేయిస్తున్నారన్నారు. గత 30 ఏళ్లుగా నెల్లూరు వాసులకు తానేంటో తెలుసునని అన్నారు. విమర్శలతో తనకు జరిగిన నష్టం ఏమి లేదన్నారు. 41వ డివిజన్‌లో నాలుగేళ్లలో మూడున్నర కోట్ల రూపాయలు నిధులు ఖర్చు పెట్టామని తెలిపారు. ఇటీవల రూ.20లక్షల రూ పాయలతో రోడ్డు వేశామన్నారు. స్థానికఅవసరాలను దృష్టిలో ఉంచుకుని 30 నుంచి 40లక్షల రూపాయలు వెచ్చించేందుకు వెనుకాడమని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసిం దన్నారు. ఈ కార్యక్రమంలో విజయడెయిరి ఛైర్మన్ రంగారెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకు మార్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మీ , ఇన్‌ఛార్జి బాబ్జి, కార్పొరేటర్లు అవినాష్, నూనె మల్లిఖార్జున యాదవ్, వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెపటైటిస్-బి వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదు

**వింజమూరు, జులై28ప్రభాతవార్త:** హెపటైటిస్-బి వ్యాది చూసేందుకు ప్రమాదకర జబ్బుగా కనిపించదుకానీ ప్రాణాంతకమైన వైరస్‌లు శరీరంలో ఉంటాయని సమయానికి చికిత్స చేయకపోతే ఎయిడ్స్ కంటే ప్రమాదకరమైందని నిరూపించబడిందని రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్‌ఒ, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మాశిలామణి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక హాస్పెటల్లో హెపటైటిస్ బి వ్యాధినిరాణా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ హెపటైటిస్‌ను డాక్టర్ బ్లిమ్‌బర్గ్ ఈ వైరస్‌ను కనుగొని నివారణకు టీకాను కనిపెట్టారన్నారు. హెపటైటిస్ వైరస్‌ను నిర్లక్ష్యం చేసిన చాలామంది తమ జీవితాలను కోల్పోయారన్నారు. హెపటైటిస్‌వలన కాలేయం ఎక్కువగా పెరుగుతుందన్నారు. హెపటైటిస్ ఎబిసిడిఇలుగా గుర్తించారన్నారు. కలుషిత ఆహారం, నీరు తీసుకున్నపుడు ఈ వైరస్ మనలోకి ప్రవేశిస్తాయన్నారు. ఎడిఇ వస్తే కళ్ళు పచ్చగా మారుతాయని, జ్వరం వస్తు బాగా నీరసించిపోతారన్నారు. సరైన వైద్యం తీసుకుంటే మనిషి ఆరోగ్యవంతుడిగా తయారవుతారన్నారు. గర్భిణీలకు హెపటైటిస్ వస్తే ప్రమాదకరమన్నారు. హెపటైటిస్‌బి,సిలు దీర్ఘకాలికంగా శరీరంలో ఉండిపోతాయన్నారు. దీంతో లివర్‌క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదం ఉందన్నారు. హెపటైటిస్‌బి,సి ప్రమాదకరమే అయినా మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. హెపటైటిస్‌వలన శరీరం, కళ్ళు, గోళ్ళు పసుపురంగులోకి మారడం, ఫ్లూలక్షణాలు , ముదురు పసుపురంగులో మూత్రం, మలం విసర్జించడం, పొత్తికడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, ఆకస్మికంగా బరువు తగ్గిపోతారన్నారు. హెపటైటిస్‌ను నివారించేందుకు బిడ్డకు చిన్నతనంలోనే దానికి సంబంధించిన టీకాలు వేయించాలన్నారు. ఇప్పటివరకు సిఇ వ్యాక్సిన్ కనుగొనలేదన్నారు. హెపటైటిస్ బి సంక్రమణ వ్యాధి అన్నారు. ఈవ్యాధి ఉన్నవారి టూత్‌బ్రెష్‌ను ఉపయోగించడం, రక్తాన్ని తాకడం, అసురక్షిత శారీరసంబంధాలు ఏర్పరచుకోరాదన్నారు. కలుషితమైన నీరు, ఆహారాన్ని తీసుకోరాదన్నారు. బయట ఆహారపదార్థాలు ఎక్కువగా తినడం, ఆల్కహాల్ తీసుకోవడం వలన హెపటైటిస్ బాధితులుగా గుర్తించాల్సి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, చెన్నై రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పెటల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది హెప్సిబ, శాలిని, కీర్తన, ప్రేమలీల, దీన తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో ప్రతికుటుంబానికి ఆర్థిక చేయూత



**ఆత్మకూరు, జులై28ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎసిఎస్‌ఆర్‌కాలనీసచివాలయం పరిధిలో శుక్రవారం 17,19,20 వార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజా ప్రతినిధులు,, నాయకులు ఘనస్వాగతం పలికారు. పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి గడపకు వెళ్ళిన ఎమ్మెల్యే జగన్మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి అందజేసిన సంక్షేమ పథకాలను తెలిపే కరపత్రాలను అందజేశారు. వార్డుల పరిధిలో పలు ప్రాంతాలల్లో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్‌లు నిర్మాణాలు కావాలని ప్రజలు కోరడంతో వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. 19వ వార్డులో ధారా కమలమ్మ అనే ఉమ్మ డి కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నవరత్నాల ద్వారా అత్యధికంగా సంక్షేమ పథకాలు వర్తించడంతో వారి తో మాట్లాడారు. 17వ వార్డులో పఠాన్ మసూమ్‌సా అనే వ్యక్తి తన కుటుంబ పరిస్థితిని వివరించి తనకు పింఛను మంజూరు చేయించాలని కోరడంతో ఎమ్మెల్యే వెంటనే తన సొంత నిధుల నుండి 6వేల రూపా యలను అతనికి అందజేశారు. పింఛను మంజూరు చేయమని అధికారులను ఆదేశించారు. 17వ వార్డులో ముస్లిం యువత కు క్రికెట్ కిట్‌ను అందజేశారు. మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌ను యువత క్రికెట్‌కిట్ అందజేయాలని కోరడంతో తన సొంత నిధులతో క్రికెట్‌ను తెప్పించి యువతకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి యువతకు అందజేశారు. మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా పేరుతో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రనోత్సహించాలనే లక్ష్యంతో 45రోజులపాటు క్రీడలు నిర్వ హిస్తున్నారని, ప్రతి ఒక్కరూ సచివాలయాల ద్వారా తమ పేర్లను నమోదు చేసుకొని తమలోని క్రీడా సామర్థ్యాన్ని చూపితే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని యువతను ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కోటికుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి దంపతులు



**బుచ్చి జులై 28 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న కోటి కుంకుమార్చన కార్యక్రమంలో రాజ్యసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ చేశారు. అనంతరం వారికి ఆలయ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు అమ్మవారి బొమ్మను బహుకరించారు. పూజా కార్య క్రమాల అనంతరం ఆ దంపతులను శేషవస్త్రంతో సత్కరించి వారికి ప్రసాదాలు అందజేశారు.

# జనసైనికులకు "బ్రో" చిత్రం బెనిఫిట్‌షో




**నెల్లూరు, జులై28 ప్రభాతవార్త-విద్య** జనసేన అదినేత, పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్, సుప్రీం హీరో సాయిధరమ్‌తేజ్ కలిసి నటించిన చిత్రం బ్రో. ఈ చిత్రం శుక్రవారం విడుదలైన సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెనారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ల ఆధ్వర్యంలో జనసైనికులకు బెనిఫిట్‌షో ను శుక్రవారం ఉదయం నగరంలోని స్థానిక ఎంజిబి మాల్‌లో ప్రదర్శించారు. కార్యకర్తలు, పార్టీ అభిమానులతో కలిసి వారు చిత్రాన్ని వీక్షించారు. అనంతరం సినిమా విడుదల సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి చిత్రం అఖండ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్‌చెనారెడ్డి మా ట్లాడుతు నేటి యాంత్రిక జీవితంలో కుటుంబాల్లో విలువలు తగ్గిపోతున్నాయని, వాటిని గురించి తెలిపే చిత్రంగా బో నిలుస్తుందన్నారు. కుటుంబంలోని అందరూ కూర్చుని చూసే చక్కటి త్రిమని కితాబిచ్చారు. దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు జీవితంలో ఎంత బిజీగా ఉన్నా కుటుంబ సభ్యులకు టైం కేటాయించాలని ఈ చిత్రం సందేశమని, ప్రతీఒక్కరి జీవితంలో ఈ సినిమా తాలూకూ సన్నివేశాలు ఉంటాయన్నారు. అందరూ ఈ చిత్రాన్నివిజయవంతం చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.ఆలియా, మస్తాన్,రవి తదితరులు పాల్గొన్నారు.

# వైరస్ బ్యాక్టీరియా ప్రొటోజోవాలతో హెపటైటిస్ వ్యాధి వస్తుంది



**నెల్లూరు జులై 28, ప్రభాతవార్త-వైద్యం** వైరస్, బ్యాక్టీరియా, ప్రొటోజోవాలతోపాటు పలురకాల మందుల వల్ల కూడా హెపటైటిస్ వ్యాధి వస్తుందని నారాయణ ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ ఎంజి శ్రీనివాస్, డాక్టర్ విద్వారకానాథ్‌లు వివరించారు. శుక్రవారం ఆ ఆసుపత్రిలో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెపటైటిస్ కాలేయానికి సంబంధించిన వ్యాధన్నారు. ఈవ్యాధి బయటపడేందుకు దాదాపు 20రోజులు పడుతుందన్నారు. చలిజ్వరం, తలనొప్పి, కళ్ళు, నాలుక పచ్చగా మారిపోవడం, చేతులు, కాళ్ళు గోర్లు పసుపుగా మారిపోవడం దీని లక్షణాలన్నారు. కాలేయ భాగం నొప్పిగా మారుతుందన్నారు. దీనితో పాటు ప్లీహం కూడా పెరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. హెపటైటిస్ సోకినవారికి గ్లూకోజ్, పళ్ళంసాలు, కొబ్బరినీళ్ళు తాగించాలన్నారు. అవసరమైతే నరాల ద్వారా కూడా సెలైన్ రూపంలో గ్లూకోజ్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రోగికి విటమిన్-సి ఇంజెక్షన్ అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాసులరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ బి హరిప్రసాద్‌రెడ్డి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ హరీష్, ఆపరేషన్స్ హెడ్ రామారావు, డిజిఎం ఏసి శేఖర్‌రెడ్డి, ప్రభాకర్, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెపటైటిస్‌పై నిర్లక్ష్యం తగదు



**నెల్లూరు జులై 28, ప్రభాతవార్త-వైద్యం** హెపటైటిస్ వ్యాధిపై నిర్లక్ష్యం తగదని, ప్రాణాంతక వ్యాధని నారాయణ ఆసుపత్రి గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ వి ద్వారకానాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నారాయణ ఆసుపత్రిలో సిపి, పిహెచ్‌పిడబ్ల్యూఏ సభ్యులకు హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్వారకానాథ్ మాట్లాడుతూ ఈ వ్యాధిపై నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ప్రమాదమన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివారణే లక్ష్యంగా ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జూలై 28న ప్రపంచ హెపటైటిస్ నివారణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించిందన్నారు. ఈ వ్యాధిలో విరోచనాలు, అలసట, ఆకలి లేకపోవడం, జ్వరం, కడుపునొప్పి, బరువు తగ్గడం, కామెర్లు, కాళ్ళు పొట్టవాపు రావడం లాంటి లక్షణాలు ఉంటే దానిని హెపటైటిస్‌గా గుర్తించవచ్చున్నారు. వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రజలను అప్రమత్తంగా ఉండి ఈవ్యాధికి గురికాకుండా చూడాలన్నారు. హెపటైటిస్ నివారణకు ఇంజెక్షన్ తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. అనంతరం పిహెచ్‌పి నాయకులు డాక్టర్ ద్వారకానాథ్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ బి హరిప్రసాద్‌రెడ్డి, జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, డిజిఎం అలిమిలి చంద్రశేఖర్‌రెడ్డి, అనుమల జయప్రకాష్, సిపి, పిహెచ్‌పిడబ్ల్యూఏ జిల్లా కన్వీనర్ శాఖవరపు వేణుగోపాల్, జి శేషయ్య, డి శ్రీనివాసులు, సి వీరయ్య, ఎన్ ప్రసాద్, పి మోహన్, ఓ మస్తానయ్య, కె సాయిస్వరూప్‌మోహన్, పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు పటిష్ట బందోబస్తు



**నెల్లూరు క్రైమ్, జులై28, ప్రభాతవార్త** రొట్టెల పండుగకు బందోబస్తు సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ డాక్టర్ కే.తిరుమలేశ్వరరెడ్డి. రొట్టెల పండుగకు 2500 మంది పోలీసు ఫోర్స్‌తో పటిష్ట బందోబస్తు నడుమ సర్వం సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. బారా షాహిద్ దర్గా రొట్టెల పండుగ ఈనెల 29వ తేదీ నుంచి ఆగష్టు2వ తేదీ వరకు జరుగనుంది. ఈ సందర్భంగా మెయిన్ దర్గా, ఘాట్ ఏరియా, ట్రాఫిక్, పార్కింగ్ ఏరియాలను సెక్టార్లుగా విభజించి నిర్వహించాల్సిన విధులను క్షుణ్ణంగా వివరించిన ఎస్పీ. ఐదు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలలో ప్రధానమైన గంధమహోత్సవం నాడుమరింత పటిష్టంగా విధులు నిర్వహించాలని హెచ్చరించారు. దర్గా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్‌లలో ఉండే రద్దీకి తగ్గట్లుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు అమలు చేసే విధంగా సిబ్బందికి సూచించారు. దర్గా పరిసర ప్రాంతాల్లో డ్రోన్, సీసీ కెమెరాల నిఘా నీడలో 24గంటల పాటు కంట్రోల్ రూం పర్యవేక్షణ, రొట్టెల పండుగలలో వాహనాల పార్కింగ్ అనేది కీలకం. బయట నుండి వచ్చే వాహనాలకు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే ఉంచాలన్నారు. 3 ముఖ్యమైన ట్రాఫిక్ దవర్షన్ పాయింట్స్, 24 పార్కింగ్ ప్రదేశాలు, 13 మేజర్, 11 మైనర్ పార్కింగ్ ప్రదేశాలను, మొబైల్ పార్టీలు-19, 24 జంక్షన్ పాయింట్లను, 60 సాధారణ ట్రాఫిక్ రెగ్యులేషన్ పాయింట్‌లను గుర్తించారు. కంటిన్ జెన్సీప్లాన్, క్యూఆర్‌టీ టీంలు, రిజర్వు ఫోర్స్ అన్ని వేళలా అత్యవసర సంఘటనలు ఎదుర్కోవడానికి పోలీసు సిబ్బందికి తెలియజేశారు. సెక్టార్ ఇన్‌ఛార్జి ఆఫీసర్‌లు షిఫ్టులకు అతీతంగా సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించి విధులలో నిమగ్నం చేయాలని, అదే విధంగా విధులు అనంతరం కూడా సెక్టార్ సిబ్బంది అందరికి డీ- బ్రీఫింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. అందరూ మాన్ పాక్స్, పబ్లిక్ అడ్రస్స్ సిస్టంను విరివిగా ఉపయోగించి కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలని, అందరూ సమయపాలన పాటిస్తూ, ప్రతి ఒక్కరూ ఐడీ కార్డు, విజిల్, రైన్ కోట్, డ్యూటీ పాస్ పోర్టులతో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలలో వారు తప్పక హాజరుగా ఉండాలి. ఎవరైనా అలసత్వం ప్రదర్శించిన, గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించి విధులు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. బోటింగ్ పాయింట్‌లలో కెపాసిటీకి మించి, లైఫ్ జాకెట్‌లు లేకుండా యాత్రికులు బోటు షికారు చేయనీకూడదు. ఇతర విభాగాలలో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు విజయవంతం చేయాలని సూచించారు. సెంట్రల్ క్రైం స్టేషన్ అధికారులు, సిబ్బంది ఈ ఉత్సవాలలో జరిగే దొంగతనాలు, నేరాలను అరికట్టే క్రమంలో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్‌ఓపీలచే ముమ్మర తనిఖీలు మొత్తం బందోబస్తు పోలీసు సిబ్బంది, అధికారులకు అనుకూలంగా ఉండేలా తగిన వసతితో పాటు బోజనాల ఏర్పాట్లు చేసిన జిల్లా ఎస్పీ తగిన సూచనలు చేశారు.